ఆంధ్రప్రదేశ్ సమగ్ర చరిత్ర - సంస్కృతి VII

# ఆధునిక ఆంధ్ర, హైదరాబాదు

## క్రీ.శ. 1858 - 1956


ప్రధాన సంపాదకులు : **వకుళాభరణం రామకృష్ణ**

సంపాదకులు : **బి. కేశవనారాయణ**

**సంపాదక వర్గం**

అడపా సత్యనారాయణ

ఎ.ఆర్. రామచంద్రా రెడ్డి

**అనువాదం**

కాకాని చక్రపాణి

దుర్గెంపూడి చంద్రశేఖర రెడ్డి

టంకశాల అశోక్

ఎ.వి. పద్మాకర్ రెడ్డి

అయినవోలు ఉషాదేవి



ఎమెస్కో

# విషయసూచిక


1. ఒక దశనుంచి మరొక దశకు 1-10
*బి. కేశవ నారాయణ*

**రాజకీయాలు, పరిపాలన, ఆర్థిక వ్యవస్థ**

2. ఆంధ్రలో పరిపాలన 13-16
*అరవింద్ కుమార్*

3. హైదరాబాద్ సంస్థానంలో భూమిశిస్తు విధానం 17-26
*వి. రామకృష్ణా రెడ్డి*

4. హైదరాబాద్ సంస్థానంలో చైతన్యం: సాలార్‌జంగ్ సంస్కరణలు 27-40
*హెచ్. రాజేంద్రప్రసాద్*

5. వ్యవసాయం, నీటిపారుదల 41-53
*తంగెళ్లపల్లి విజయకుమార్*

6. ఆంధ్రలో పరిశ్రమల పెరుగుదల 54-62
*మొవ్వ శ్రీనివాస రెడ్డి*

7. హైదరాబాద్ రాజ్యంలో పారిశ్రామికాభివృద్ధి 63-71
*మొవ్వ శ్రీనివాస రెడ్డి*

8. తెలంగాణలోని తెలుగు ప్రజల ఆత్మగౌరవ ఉద్యమం: 1900-1920 72-81
*వై. సుదర్శనరావు*

9. ఆంధ్రజనసంఘం, కృషి 82-89
*అరవింద్ కుమార్*

10. ఆంధ్రలో రాజకీయ చైతన్య ఆరంభం, అభివృద్ధి - 1905 వరకు 90-103
*ఐ. దోసగిరిరావు*

11. స్వదేశీ ఉద్యమం, 1905-1911 104-117
*ఎ. మారేశ్వర రావు*

12. హోం రూల్ ఉద్యమం 118-130
*బి.ఆర్. ప్రసాదరెడ్డి*

13. దివ్యజ్ఞాన సమాజం 131-142
*చాగంటి ఆంథోనీ*

14. ఆంధ్రలో సహాయ నిరాకరణోద్యమం, 1920–1922 143–158
*ఎ.ఆర్. రామచంద్రారెడ్డి, కె. గజేంద్ర రెడ్డి*

15. ఆంధ్రలో జాతీయవాద రాజకీయాలు, 1922–1929 159–169
*పి. శివశంకర్ రెడ్డి*

16. ఆంధ్రలో శాసనోల్లంఘనోద్యమం, 1930–34 170–189
*పి. శివశంకర రెడ్డి*

17. హైదరాబాదు రాజ్యంలో జాతీయోద్యమం, 1920–1948 190–205
*ఎస్. అంజయ్య*

18. ఇత్తెహాద్ – ఉల్ – ముస్లిమీన్, 1940–1948 206–220
*ఎమ్.ఎ. మొయిద్ & ఎ. సునీత*

19. మద్రాసు ప్రెసిడెన్సీలో మొదటి కాంగ్రెసు మంత్రివర్గం, 1937–1939 221–234
*తల్లా ప్రగడ సత్యనారాయణమూర్తి*

20. క్విట్ ఇండియా ఉద్యమం, 1942–1944 235–251
*సి. హెచ్. ముత్యాలయ్య నాయుడు*

21. క్విట్ ఇండియా అనంతర ఉద్యమం 252–262
*సి. హెచ్. ముత్యాలయ్య నాయుడు*

22. జాతీయోద్యమంలో మహిళల పాత్ర 263–276
*కె. జానకి*

23. బ్రాహ్మణేతర ఉద్యమం 277–292
*కె.సి.సూరి & ఎస్.అంజయ్య*

24. హైదరాబాదు రాజ్యంలో కిసాన్ ఉద్యమం 293–301
*సారంపల్లి మల్లారెడ్డి*

25. ఆంధ్రలో రైతాంగ ఉద్యమం, పోరాటాలు 302–320
*జి. వేంకటేశ్వరరావు & కొల్లి నాగేశ్వరరావు*

26. తెలంగాణా రైతాంగ పోరాటం, 1940–1956 321–331
*ఇనుకొండ తిరుమలి*

27. సోషలిస్టు ఉద్యమం 332–340
*ఎమ్.మాధవరావు, ఎ.వి.కె.చైతన్య & రావెల సోమయ్య*

28. ఆంధ్రనాట కమ్యూనిస్టు ఉద్యమ పుట్టుక, అభివృద్ధి 341–356
*టి. లక్ష్మీనారాయణ*

29. తెలంగాణలో కమ్యూనిస్టు ఉద్యమం 357-365
*కందిమళ్ల ప్రతాప రెడ్డి*

30. ఆంధ్ర ప్రాంతంలో విద్యార్థి ఉద్యమం - ఆవిర్భావం, అభివృద్ధి 366-383
*టి. లక్ష్మీనారాయణ*

31. ఆల్ హైదరాబాద్ స్టూడెంట్స్ యూనియన్, 1939-1956 384-395
*టి. లక్ష్మీనారాయణ*

32. హైదరాబాదు సంస్థానంలో కార్మికోద్యమం 396-408
*టి. లక్ష్మీనారాయణ*

33. ఆంధ్ర, రాయలసీమల్లో కార్మికోద్యమం 409-422
*టి. లక్ష్మీనారాయణ*

34. ఆంధ్ర రాష్ట్రావిర్భావం, 1953 423-437
*పి. కృష్ణమూర్తి*

35. ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావం, 1953 - 1956 438-450
*పి. కృష్ణమూర్తి*

## సమాజం, సంస్కృతి, కళలు

36. క్రైస్తవ సంఘాల కార్యకలాపాలు 453-465
*జోలెపాళ్యం మంగమ్మ*

37. హైదరాబాదు రాజ్యంలో విద్యాభివృద్ధి 466-475
*అరవింద కుమార్*

38. హైదరాబాదు రాజ్యంలో ఆర్యసమాజం 476-481
*అరవింద్ కుమార్*

39. బ్రహ్మ సమాజ ఉద్యమం 482-487
*వకుళాభరణం రామకృష్ణ*

40. ఆంధ్రలో ఆది-హిందూ ఉద్యమం, 1917-1947 488-500
*అడపా సత్యనారాయణ*

41. హైదరాబాదు రాజ్యంలో ఆది-ఆంధ్ర ఉద్యమం 501-510
*ఇ. సుధారాణి*

42. ఆంధ్రప్రాంతంలో సంఘసంస్కరణ: స్త్రీలు, విద్య, వివాహం 511-523
*వి. లలిత*

43. పవిత్రత, దేవదాసీ వ్యతిరేక ఉద్యమం 524-532
*కె. హెచ్. ఎస్. ఎస్. సుందర్*

44. కూచిపూడి నృత్య పరిణామం 533-539
జొన్నలగడ్డ అనురాధ

45. నాటకకళా ఉద్యమం 540-549
పెద్ది రామారావు

46. ప్రజా సాంస్కృతిక ఉద్యమం 550-555
వకుళాభరణం రామకృష్ణ

47. చిత్ర కళాభివృద్ధి 556-568
బి.సుధారెడ్డి

48. సినిమా పరిశ్రమ 569-580
ఎ.మారేశ్వరరావు

49. ఆంధ్రప్రదేశ్‌లో ఆదివాసీలు

ఎ. బంజారాలు 581-587
వి. లలిత

బి. చెంచులు 588-593
వి. లలిత

సి. గోండ్లు 594-603
పి. వెంకట్రావు

డి. కొలాములు 604-610
వి. లలిత

ఇ. కొండరెడ్లు 611-617
వి. లలిత

ఎఫ్ కోయలు 618-626
వి. లలిత

జి. సవరలు 627-636
వి. లలిత

హెచ్. యానాదులు 637-643
వి. లలిత

ఐ. యెరుకలవారు-పూర్వ నేరగిరిజనులు 644-650
మల్లి గాంధీ


**తిరుగుబాట్లు, వైద్యం**


50. రంప తిరుగుబాటు 1922-1924 653-662
పి. కృష్ణమూర్తి

51. హైదరాబాదు రాష్ట్రంలో గిరిజన తిరుగుబాట్లు 663-671
ఎన్. వేణుగోపాల్

52. ఆయుర్వేద వైద్య పునరుద్ధరణ 672-683
పి.వి. రంగనాయకులు

53. హైదరాబాదు రాజ్యంలో వైద్యం, ఆరోగ్యసేవలు 684-696
ఎన్. పురేంద్రప్రసాద్


**భాష, సాహిత్యం**

54. ఆంధ్రలో తెలుగు పత్రికలు 699-711
గోపరాజు నారాయణ రావు

55. హైదరాబాదు రాజ్యంలో తెలుగు పత్రికలు 712-717
గోపరాజు నారాయణరావు

56. హైదరాబాదులో ఉర్దూ పత్రికలు / జర్నలిజం 718-724
ఎం.ఎ.మాజిద్

57. తెలంగాణలో గ్రంథాలయోద్యమం 725-736
ఎ.ఎ.ఎన్.రాజు

58. ఆంధ్రలో గ్రంథాలయోద్యమం 737-748
వెలగా వెంకటప్పయ్య

59. తెలుగు భాషా సాహిత్యాలు 1858-1905 749-759
పి. గోపీచంద్

60. తెలుగులో జాతీయోద్యమ సాహిత్యం 760-769
వెలుదండ నిత్యానంద రావు

61. తెలుగు సాహిత్యంలో కాల్పనికోద్యమం 770-779
సి. మృణాళిని

62. అభ్యుదయ సాహితోద్యమం 780-792
ఎస్.వి. సత్యనారాయణ

63. సంస్కరణోద్యమ సాహిత్యం 793-799
కాత్యాయనీ విద్మహే

64. తెలుగులో దళిత సాహిత్యం, 1900-1950 800-805
బన్న అయిలయ్య

పదపట్టిక 806-815

ముఖ్యపదసూచి 816-826

అధ్యాయం-1

# ఒక దశనుంచి మరొక దశకు

*- బి. కేశవ నారాయణ*

భారతీయుల ప్రజాజీవితంలో అనేక కొత్త మార్పులకు 1858 వ సంవత్సరం నాంది పలికింది. వారి లక్ష్యాలను, సాధించిన విషయాలను పోల్చి చూస్తే అంతకన్నా ముందు స్థితికి, తర్వాతి స్థితికి చాలా తేడాలున్నాయి. ఈ రెండు దశల కాలపరిధి ఇంచుమించు సరిసమానమైనది.

1858 లో రెండు కీలకమైన నిర్ణయాలు జరిగాయి. మొదటిది ఇంగ్లీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ రద్దు. దానితో బ్రిటిష్ వలసపాలన మొదటి దశ ముగిసింది. కంపెనీ హయాంలో దేశాభివృద్ధి రీత్యా చెప్పుకోదగిందేమీ జరగలేదు. రెండవ నిర్ణయం కంపెనీ పాలన స్థానంలో బ్రిటిష్ పార్లమెంటు పాలనను ప్రవేశపెట్టటం. వలసపాలన సామ్రాజ్యవాదస్వభావం ఈ రెండవ దశలో మౌలికంగా ఏమీ మారలేదు. అయితే సామ్రాజ్యవాద ప్రయోజనాలను కాపాడటంతో పాటుగా కొన్ని ప్రగతిశీల సంస్కరణలను ప్రవేశపెట్టారు. వాటి ఫలితంగా ప్రజాజీవనానికి సంబంధించిన వేర్వేరు రంగాలలో కొన్ని మార్పులు చోటు చేసుకున్నాయి. పరాయి పాలకుల దృష్టి మారిందనటానికి, భారతదేశంలో వారి పరిపాలనస్ఫూర్తి కూడా మారిందనటానికి అది సంకేతమైంది. ఆ దశలో స్థానికప్రజలకు కొత్త నాయకత్వం ముందుకొచ్చింది. వారి నాయకత్వాన, వలస ప్రభుత్వ విధానాల పట్ల ప్రజల దృష్టి మారసాగింది. వారిలో నూతనచైతన్యం వెల్లివిరియసాగింది. ఆ క్రమంలో ఏవో కొన్ని వర్గాలకిగాక అన్ని ప్రజావర్గాల వారికీ కొత్త ఆకాంక్షలు ఏర్పడటం మొదలైంది.

1857 నాటి ఘటనలు పాలకులు, పాలితులు ఇరువురి వైఖరులలోనూ మార్పులకు శ్రీకారం చుట్టాయి. ప్రజల అసంతృప్తి అంతవరకు ఉత్తర భారతదేశంతో పోల్చితే, కంపెనీ ప్రత్యక్షపాలన కింద ఉండిన ఆంధ్ర జిల్లాలలో (కోస్తా, రాయలసీమ), నిజాం రాజ్యంలో తక్కువ స్థాయిలో ఉండేది. సిపాయి తిరుగుబాటు తర్వాత పెరిగే సూచనలు కన్పించాయి. ఆ విధంగా, అప్పటికి సుమారు వందేళ్లుగా పాలిస్తుండిన కంపెనీ భవిష్యత్తుకు దారులు మూసుకుపోయాయి. కంపెనీ బదులు బ్రిటిష్ రాచరికపాలన ఆరంభమైంది. ఆ మార్పు వేగంగా, రక్తపాతరహితంగా జరిగింది. ఈ రెండు పాలనలకు మధ్య కీలకమైన తేడా వాటి విధానాలలో, పరిపాలనలలో కన్పించింది. కంపెనీ పాలన ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో నిమిత్తం లేకుండా లాభార్జనపై దృష్టి పెట్టగా, ఈ కొత్త పరిపాలనలో మెరుగైన పద్ధతులను ప్రవేశపెట్టారు.

సుమారు తొంభై సంవత్సరాల పాటు సాగిన బ్రిటిష్ రాచరికపాలనలో ఆయా ప్రాంతాలలో స్థానికమైన అశాంతి కొంత తగ్గింది. కొన్ని రంగాలలో అభివృద్ధి కనిపించింది. ప్రజలలో జాతీయతాస్పృహ పెరిగింది. గతానికన్నా భిన్నంగా విద్యారంగంలో మార్పులు, సామాజికసంస్కరణలు, కాలం చెల్లిన హిందూ సంప్రదాయాలలో మార్పులు, రవాణా-కమ్యూనికేషన్ సదుపాయాల మెరుగుదల, వ్యవసాయకార్యకలాపాల విస్తరణ, ఎప్పుడూ లేని స్థాయిలో రాజకీయకార్యకలాపాలు పెరిగాయి. మౌలిక పాలనరంగంలో రాజరికవ్యవస్థ జోక్యం చేసుకోలేదు. కాని పర్యవేక్షక, నియంత్రణవ్యవస్థలలో నిర్మాణపరమైన మార్పులు కొన్ని ప్రవేశపెట్టారు. 1858 నాటి రాజప్రకటన, కొత్త ప్రభుత్వపు ప్రాథమ్యాలేమిటో సూచించింది. ప్రజల మతవిశ్వాసాలు, సంప్రదాయాలలో జోక్యం చేసుకోబోమని, న్యాయపాలన అమలుకాగలదని, తగు అర్హతలు గల భారతీయులకు ప్రభుత్వ సర్వీసులలో స్వేచ్ఛగా, నిష్పాక్షికమైన విధంగా అవకాశాలు లభించగలవని ఆ ప్రకటనలో హామీ ఇచ్చారు.